క్లుప్తంగా

శాంతికుమార్‌కు టికెట్ ఇవ్వాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): బీసీల ఆత్మగౌరవం సాధించేదాక పోరాటం కొనసాగి స్తామని ఓబీసీ డెవలప్‌మెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కోట్ల కిషోర్ అన్నారు. గురువారం టీఎన్‌జీఓ భవన్‌లో ఓబీసీ నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. శాంతికు మార్‌కు టికెట్ ఇస్తే గెలిపించుకుంటామని అన్నారు. రాజకీయ పార్టీలన్నీ బీసీలకే టికెట్లు ఇవ్వాలన్నారు. యువత అధ్యక్షుడు శివప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు షాహిన్

జడ్చర్ల టౌన్: మహారాష్ట్రలో జరిగే ఆల్ ఇం డియా యూనివర్సిటీ క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ పోటీలకు జడ్చర్లకు చెందిన షాహిన్ ఎంపికై నట్లు మినీస్టేడియం కోచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక సీఐ ఆదిరెడ్డి, ఎస్‌ఐ శివానందరావులు షాహిన్‌ను అభినం దించారు. జాతీయస్థాయిలో రాణించి జడ్చ ర్లకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్ పార్టీకే మద్దతు

మహబూబ్‌నగర్ రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రజాదీవెన సభలో ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని చెప్పడం శుభ పరిణామమని ఎమ్మార్పీఎస్ (టీఎస్) దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానికంగా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్‌కు మద్దతుగా ఉంటామన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంబులయ్య, జిల్లా అధ్యక్షుడు నరేష్, నాయకులు పాల్గొన్నారు.

రైలు కిందపడి మహిళ మృతి

దేవరకద్ర: కౌకుంట్ల రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కిందపడి గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. రైల్వే ఎస్‌ఐ సయ్యద్ అక్బర్ మాట్లాడుతూ.. ఓ గుర్తు తెలియని మహిళ కౌకుంట్ల స్టేషన్ సమీ పంలో రైలు కింద పడినట్లు వివరించారు. ట్రాక్ పక్కన ఆమె మృతదేహం ఉండగా గుర్తిం చినట్లు వివరించారు. మృతదేహానికి పంచ నామా చేసి జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు వివ రించారు. ఈ మేరకు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

అధ్యక్షుడిగా బాలరాజు

మహబూబ్‌నగర్ రూరల్: టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా బాలరాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రమేష్, రాష్ట్ర ఉపా ధ్యక్షుడిగా గండి బాలరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సింగపాగ జంగయ్యలు ఎన్నిక య్యారు. ఈ మేరకు నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు నియామక పత్రాలు అందజేశారు.

రోబోల ప్రదర్శన

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రం లోని రెయిన్‌బో పాఠశాలలో గురువారం రోబోల ప్రదర్శన నిర్వహించారు. డీఈఓ రవీందర్ ప్రారంభించారు. భవిష్యత్‌లో సాంకే తికత పూర్తిగా ఆర్టిఫీషియల్ ఇంటలీజెన్స్ మీద ఆధారపడి ఉంటుందన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులను ఏఐ, రోబోటిక్స్ విధానం వైపు నడిపించడం అభినందించ దగ్గ విషయం అన్నారు. కరస్పాండెట్ మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

రాజాపూర్: మండల పరిధిలోని మల్లేపల్లి శివారు వాగులో గురువారం ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తర లిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు కేసునమోదు చేసినట్లు రాజాపూర్ ఎస్‌ఐ రవి తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలించినా, కృత్రిమ ఇసుకను తయారుచే సినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భూత్పూర్ : మండలంలోని తాటికొండ వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుకను తర లిస్తున్న ట్రాక్టర్‌ను గురువారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. జాతీయ రహదారిపై తాటికొండ స్టేజి వాహనాల తనిఖీ చేస్తుండగా ట్రాక్టర్ పట్టుబడినట్లు వివరించారు. డ్రైవర్, యజమాని తిరుపతయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

కరపత్రం విడుదల

మహబూబ్‌నగర్ రూరల్: మాదిగ, మాదిగ ఉప కులాలల జిల్లా సదస్సు కరపత్రాలను గురువారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహం లో ఎమ్మార్పీఎస్ (టీఎస్) నాయకులు ఆవిష్క రించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంబు లయ్య, దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లె పోగు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తూ కాలయాపన చేస్తుందని అన్నారు. ఈనెల 22న ఉదయం 11 గంటలకు జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు వివరించారు. జిల్లా అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి రావుల కృష్ణ పాల్గొన్నారు.

వీరారెడ్డికి నివాళి

దేవరకద్ర: మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి వర్ధంతి గురువారం నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్‌లో వీరారెడ్డి చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, రాం దాసు, అభిమానులు టీసీ శ్రీనివాస్, రంజిత్, రాములు తదితరులు పాల్గొన్నారు.

వనిత.. ప్రగతి బావుటా



- ఇంట్లో నుంచి ఆడపిల్లలకు ప్రోత్సాహం రావాలి
- ఎలాంటి పరిస్థితుల్లోనూ లింగ వివక్షత చూపరాదు
- 'సాక్షి' డిబేట్‌లో మనోభావాలు పంచుకున్న మెడికోలు

రేపటికి ముందడుగు

జాతీయ నేర పరిశోధన సంస్థ గణాంకాలను పరిశీలిస్తే దేశంలో మహిళలపై వేధింపులు రోజురోజుకూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పనిచేసే ప్రదేశంలోనే కాదు.. ఇంటా.. బయట మహిళలు వివిధ రూపాల్లో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో 'మహిళలపై వివక్ష- దాడులు' అనే అంశంపై 'సాక్షి' నిర్వహించిన డిబేట్‌లో పాలమూరు మెడికల్ కళాశాల హౌస్‌సర్జన్ విద్యార్థులతో పాటు నర్సింగ్ కళాశాల విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

– మహబూబ్‌నగర్ క్రైం

వివక్ష చూపించొద్దు..



చిన్ననాటి నుంచే ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలకు లింగ వివక్ష చూపించకుండా సక్రమంగా పెంచాలి. ప్రధానంగా అమ్మాయిలకు గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలి. బాలికలైనా, బాయ్స్ అయినా బాల్య దశల్లోనే చైతన్యం తీసుకురావాలి. ఇంటి దగ్గర తల్లిదండ్రులు, స్కూల్‌లో టీచర్స్ స్నేహపూర్వకంగా మెలగాలి. బయట ఏ సంఘటన జరిగినా నిర్భయంగా చెప్పుకోగలగాలి. ఈ రోజుల్లో వయసుతో పనిలేకుండా మృగాళ్లు అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. ప్రధానంగా అబ్బాయి.. అమ్మాయి అనే తేడా చూపించరాదు.

– సంతోషి, హౌస్‌సర్జన్, సంగారెడ్డి

ఆలోచనలు మారాలి..



ప్రస్తుతం అమ్మాయిల డ్రెస్సింగ్‌పై తప్పుగా కామెంట్స్ చేయడం సరి కాదు. జనరేషన్‌లో వస్తున్న మార్పులకు అనుగుణంగా మాడ్రన్‌గా రెడీ అవ్వడం తప్పుకాదు. అబ్బాయిల ఆలోచన విధానం మారాలి. ఇంట్లో కుటుంబ సభ్యులతో ఎలా ఉంటారో.. బయట అమ్మాయిలను అలాగే ట్రీట్ చేయాలి. జెండర్ వివక్ష అనేది ఉండరాదు. అందరూ సమానం అనే భావన కలిగి ఉండాలి.

– దీక్షిత, హౌస్ సర్జన్, కాగజ్‌నగర్

స్వేచ్ఛ ఇవ్వాలి..



అమ్మాయిలపై ఏదైనా దాడి జరిగినా.. అత్యాచారం జరిగినా పోలీస్ వ్యవస్థ, చట్టాలు సత్వరం స్పందించి నిందితులకు కఠిన శిక్షలు అమలు చేస్తే ఇతరులు ఎవరూ దాడులు చేయరు. ఏదైనా చేయాలంటే కఠిన చర్యలు ఉంటాయనే భయం ప్రతి ఒక్కరిలో రావాలి. ఇతర దేశాల్లో మహిళలపై ఏదైనా ఘటన జరిగితే చాలా స్పీడ్‌గా శిక్షలు ఉంటాయి. ఇప్పటి జనరేషన్ ఇలానే ఉండాలి అనే నిబంధన పెట్టకుండా కొంత స్వేచ్ఛ ఇవ్వాలి. చట్టాలు కూడా బాగా పని చేస్తే మహిళలు.. అమ్మాయిలు ధైర్యంగా ఉంటారు.

– కల్యాణి, హౌస్ సర్జన్, మిర్యాలగూడ

స్నేహపూర్వకంగా ఉండాలి..

ఎలాంటి వృత్తి.. రంగంలోనైనా మహిళలపై మొదట మెన్ డామినేషన్ అనేది ఉండరాదు. ప్రతిభగల ప్రతి అమ్మాయిని ప్రోత్సహించడం నేర్చుకోవాలి. ఇంట్లో తల్లిదండ్రులు ఐదేళ్లు నిండిన పిల్లలకు గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలి. అప్పుడే బయట వారికి ఏదైనా సంఘటన జరిగితే ధైర్యంగా తల్లిదండ్రులకు చెబుతారు. పిల్లలతో తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా ఉండాలి.

– స్వరాజ్యలక్ష్మి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్

నిందలు వేయరాదు..



అమ్మాయిలపై ఏదైనా ఘటన జరిగితే ధైర్యంగా ఇంట్లో చెప్పాలి. ప్రతి చిన్న విషయానికి నేను అమ్మాయిని అనే భావన రాకూడదు. పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కోవాలి. ఒక్కసారి తప్పు జరిగి.. పదే పదే బెదిరింపులకు గురి చేస్తే ఇంట్లో తల్లిదండ్రులు లేదా పోలీసులను ఆశ్రయించాలి. దాడి జరిగిన మహిళలకు కుటుంబ సభ్యులతోపాటు ఇతరులు ధైర్యం ఇవ్వాలి తప్ప నిందలు వేయరాదు.

– మానస, నర్సింగ్ విద్యార్థిని

లోపాలే అలుసుగా..



రాష్ట్రంలో మహిళ రక్షణ కోసం ఎలాంటి చట్టాలు తీసుకువచ్చిన దాడులు ఆగడం లేదు. పోక్సో కేసులు నమోదు చేస్తున్నా అఘాయిత్యాలు ఆగడం లేదు. ప్రధానంగా 8వ తరగతి నుంచి ప్రతి పాఠశాలలో గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలి. ఈ వయస్సులో పెడదోవ పట్టడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ఢిల్లీ ఘటన తర్వాత నిర్భయ చట్టం రూపొందించారు. మహిళలు, బాలికలకు సంరక్షణకు ఇక ఢోకా లేదని భావించారు.

– లావణ్య, నర్సింగ్ విద్యార్థిని, నారాయణపేట

చైతన్యపరచాలి..



బాలికలైనా, బాలురైనా, బాల్య దశల్లోనే చైతన్యం తీసుకురావాలి. ఇంటి దగ్గర తల్లిదండ్రులు, బడిలో ఉపాధ్యాయులు పిల్లలతో స్నేహపూర్వకంగా మెలగాలి. బయట ఏ సంఘటన జరిగినా నిర్భయంగా చెప్పుకోగలగాలి. ఈ రోజుల్లో వయసుతో నిమిత్తం లేకుండా మృగాళ్లు అఘాయిత్యాలకు పాల్పడుతున్నందున కొత్త వ్యక్తులనే కాదు.. మన అనుకున్న వాళ్ల కదలికలపై కూడా ఓ కన్నేసి ఉంచాలి.

– రక్షిత, నర్సింగ్ విద్యార్థిని

బాధ్యతలు చేపట్టిన కొత్వాల్



స్టేషన్ మహబూబ్‌నగర్: తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా జిల్లాకు చెందిన టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ గురువారం హైదరాబాద్‌లో బాధ్యతలు చేపట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కొత్వాల్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి, పర్ణికారెడ్డి, అనిరుధ్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, టీపీసీసీ నాయకుడు మధుయాష్కిగౌడ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు సత్కరించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, జహీర్ అఖ్తర్, బెక్కరి అనిత తదితరులు ఉన్నారు.

వాహనాలు ప్రారంభం

పాలమూరు: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మన మోదీ గ్యారంటీ పేరుతో చేపట్టిన డిజిటల్ క్యాంపెయిన్ వాహనాలను గురువారం పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్ రాంచందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. నేతలు శాంతికుమార్, డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి, బంగారు శృతి, పద్మజారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ఏపీ మిథున్‌రెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.

సమస్యలపై దృష్టి పెట్టాలి

నవాబుపేట: తాగునీరు, తదితర సమస్యలపై మండల అధికారులు, గ్రామాల స్పెషల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించి వాటిని పరిష్కరించాలని జెడ్పీసీఈఓ రాఘవేందర్‌రావు సూచించారు. గురువారం మండల కేంద్రంలో మండల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని సూచనలు చేశారు. సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్‌ఐ అభిషేక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' వినియోగించుకోవాలి

మహమ్మదాబాద్: కూలీలు ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ దేవన్న తెలిపారు. గురువారం మండల కేంద్రంతోపాటు నంచర్ల, దేశాయిపల్లి గ్రామాల్లో ఉపాధి పనులను పరిశీలించారు. కూలీలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఏపీఓ హరిచ్చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

భూములు క్రమబద్ధీకరించాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచితంగా భూములను క్రమబద్ధీకరిస్తామని చెప్పారని.. ప్రస్తుతం రుసుములు చెల్లించాలనడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఉచితంగా క్రమబద్ధీకరణ చేసి పేదలను ఆదుకోవాలని కలెక్టరేట్ ఏఓ శంకర్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు. మున్సిపల్ మాజీ చైర్మెన్ కె.నర్సిములు, ఫ్లోర్ లీడర్ రవికిషన్‌రెడ్డి, నాయకులు కృష్ణమోహన్, వేదవ్రత్, అనంతరెడ్డి, రాము, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

మహమ్మదాబాద్: కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని గండేడ్ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు పెంట్యానాయక్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లోకి వలసలుగా వెళుతున్నారని అనవసరంగా ప్రచారం చేస్తున్నారని.. ఎవరూ పార్టీని వీడడం లేదని తెలిపారు. గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోందని అన్నారు. మండలాలను వికారాబాద్ జిల్లాలో కలిపాలని డిమాండ్ చేశారు. వెంకట్రాంరెడ్డి, రాజేశ్వర్, రాంచంద్రారెడ్డి, అశోక్‌రెడ్డి, కిరణ్, అంజిలయ్య పాల్గొన్నారు.

ముస్తాబైన శివాలయాలు



కందూర్‌లో రామలింగేశ్వరుడి ఆలయం

సాక్షినెట్‌వర్క్: శివరాత్రిని పురస్కరించుకుని జిల్లాలోని పలు శివాలయాలను నిర్వాహకులు ముస్తాబు చేశారు. ఈ మేరకు గురువారం కల్యాణోత్సవాలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు వివరించారు. సల్కర్‌పేట్ అంతర్‌గంగ లింగేశ్వరస్వామి ఉత్సవాలు ఈ నెల 10 వరకు జరగనున్నాయి.

జిల్లా కేంద్రం హనుమాన్‌నగర్‌లోగల శ్రీనీలకంఠ మల్లికార్జున స్వామి దేవస్థానంలో 34వ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. కందూర్ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈఓ రాజేశ్వరశర్మ, జూనియర్ అసిస్టెంట్ అనంత సేన్‌రావు, చైర్మన్ నరేందర్ తెలిపారు.

బీసీ ఏలోకి మార్చాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ముదిరాజ్‌లను బీసీ ఏలోకి మార్చాలని మత్స్య కార్మికుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గోనెల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేయగా సానుకూలంగా స్పందించారని అన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైత్రి యాదయ్య, బాలగోపి, కర్దే ఆంజనేయులు పాల్గొన్నారు

తక్షణమే మధ్యంతర భృతి పెంచండి

స్టేషన్ మహబూబ్‌నగర్: మధ్యంతర భృతి 25శాతం తక్షణం పెంచే విధంగా నివేదిక ఇవ్వాలని కోరుతూ ఆల్‌మేవా రాష్ట్ర అధ్యక్షుడు ఫారుఖ్ హుస్సేన్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో పీఆర్‌సీ కమిషన్ చైర్మన్ శివశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. జవాద్ అహ్మద్, తఖీయోద్దీన్ అహ్మద్, యూసుఫ్ బిన్ నాసర్ ఉన్నారు.

మహిళల అభ్యున్నతికి తోడ్పడాలి



మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న జెడ్పీ సీఈఓ రాఘవేందర్‌రావు

సాక్షినెట్‌వర్క్: జిల్లాలోని పలు మండలాలు, పట్టణాల్లోని కార్యాలయాల్లో మహిళాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా వేధింపులు లేని జిల్లాగా పాలమూరును తీర్చిదిద్దుదామని జెడ్పీ సీఈఓ రాఘవేందర్‌రావు అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని జెడ్పీహాల్‌లో మహిళా ఉద్యోగులను సన్మానించారు. డిప్యూటీ సీఈఓ పండరీనాథ్, పీఆర్ ఈఈ నరేందర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీడీఓ కరుణశ్రీ, సూపరింటెండెంట్లు ఆనంద్, శ్రీహరి, ఇనాయత్, ఉద్యోగులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని వాసవీ డిగ్రీ కళాశాలలో అకాడమిక్ డైరెక్టర్ రజినీకాంత్, ప్రిన్సిపాల్ కొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల జూనియర్ సివిల్ కోర్టులో గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళాన్యాయమూర్తి లక్ష్మితో పాటు న్యాయవాదులు, సిబ్బందిని సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు విశ్వేశ్వర్, న్యాయవాదులు సాహితిరెడ్డి, హఫీజ, కోర్టు మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

నవాబుపేటలో సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగభూషణం, డాక్టర్ తేజస్విని, వెంకటేశ్వరప్ప, చిన్నస్వామి, చంద్రకళ, చంద్రమ్మ పాల్గొన్నారు.

మిడ్జిల్ ఎమ్మార్సీలో ఎంఈఓ మంజులాదేవి, కాంప్లెక్స్ హెచ్ఎంలు సుధాకర్, వెంకటయ్య, సరస్వతి, కవిత, హేమలత, ఇందిరా పాల్గొన్నారు.

భూత్పూర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సురేందర్‌రెడ్డి, ఏఈ పుష్పలత, మెప్మా టీఎంసీ దేవమ్మ, మహిళా రిసోర్స్ పర్సన్, మేనేజర్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రలోభాలకు లొంగవద్దు



మాట్లాడుతున్న మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ న్యూటౌన్: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపున నవీన్‌రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించారని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఇతర పార్టీల ప్రలోభాలకు లొంగకుండా.. నవీన్‌రెడ్డిని గెలిపించుకోవాలని సూచించారు. గురువారం పాల్‌కొండ వద్ద ఉన్న తన ఫాం హౌజ్‌లో మహబూబ్‌నగర్, హన్వాడ మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్‌గౌడ్, గంజి వెంకన్న, ఎంపీపీ బాల్‌రాజు, హన్వాడ అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, మల్లునర్సింహారెడ్డి, అంజనేయులు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం న్యూమోతీనగర్‌లోని అన్నపూర్ణా సమేత కాశీవిశ్వనాథేశ్వర లింగ ప్రతిష్ఠ మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. గురువారం మహోత్సవంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభాకర్‌జీ, గంజి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య లేకుండా చూడాలి



భూత్పూర్ : వేసవి నేపథ్యంలో గ్రామాల్లో తాగునీరు, విద్యుత్ సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్ట్యా సభ విద్యుత్, వ్యవసాయం, వైద్యంపై కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీపీ విద్యుత్ సమస్యల దృష్ట్యా ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంపై ఏఈ మధుకాలను ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే సైతం ఫోన్‌లో సంప్రందించినా కాల్‌డైవర్ట్ పెట్టడం ఏమిటని అన్నారు. పోతుల మడుగు ఎంపీటీసీ ఊషన్న సైతం ఏఈని నిలదీశారు. వ్యవసాయం, వైద్యంపై ఆయా శాఖల అధికారులు తమ అంశాలను వివరించారు. వైస్ ఎంపీపీ నరేష్ గౌడ్, ఎంపీడీఓ ప్రభాకర్, కోఆప్షన్ సభ్యుడు ఖాజ, ఎంపీఓ శ్రీదేవి, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓపెన్‌నాలా పరిశీలన



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 11వ వార్డు పరిధిలోని హస్నాపూర్‌కు వెళ్లేదారిలో ఓపెన్‌నాలా ఆక్రమణలకు గురవుతోందని, అది కుచించుకు పోవడంతో ఎక్కడికక్కడే మురుగు నిలిచి కొన్ని నెలలుగా దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు ఇటీవల 'ప్రజావాణి'లో కలెక్టర్ జి.రవినాయక్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గురువారం సాయంత్రం స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్‌తో పాటు రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖ అధికారులు అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఆ పక్కనే ఉన్న పొలానికి ఈ మురుగునీటిని మళ్లించి పంటలు సాగు చేసుకుంటున్నట్లు తేలింది. దీంతో హద్దు రాళ్లు ఏర్పాటు చేసి, బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని, అలాగే మురుగు ఒకేచోట నిల్వ ఉండకుండా ముందుకు వెళ్లేలా కాల్వను వెంటనే జేసీబీతో తవ్వించాలని అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈఈ వెంకటస్వామి, డిప్యూటీ ఈఈ మనోహర్, మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ ఘాన్సీరాం, మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'స్వయంపాలన'



సాక్షినెట్‌వర్క్: జిల్లాలోని వివిధ పాఠశాలల్లో గురువారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అప్పంపల్లి ప్రాథమిక పాఠశాలలో డీఈఓగా కృష్ణవేణి, ఎంఈఓగా శివకుమార్, హెచ్ఎంగా శివకళ, మరికొందరు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా కౌకుంట్ల కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీసుమన్ మహరాజ్ హాజరయ్యారు. హెచ్ఎం రవికుమార్, సురేందర్, ధనుంజయ పాల్గొన్నారు.

పెద్ద ఆదిరాల ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం నరసింహరావు, ఉపాధ్యాయులు ఎలకంటి భాస్కర్, నాగేంద్ర, సరస్వతిలు ఉపాధ్యాయులైన విద్యార్థులను అభినందించారు. బూరెడ్డిపల్లి, జడ్చర్ల పట్టణంలోని సత్యం విద్యాలయంలోనూ వేడుకలు నిర్వహించారు.

కుచ్చర్‌కల్ ప్రాథమికోన్నత పాఠశాల వేడుకలకు మాజీ సర్పంచ్ సుధారాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హెచ్ఎం సమతాదేవి, ఉపాధ్యాయులు ప్రవీణ, హెప్సిబా పాల్గొన్నారు.

జిల్లా కేంద్రం వెంకటేశ్వరకాలనీలోగల ద్యూరోకిడ్స్ స్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో కరస్పాండెంట్ టైటస్ రాజేందర్, ప్రిన్సిపాల్ శ్రీగౌరి, ఉపాధ్యాయులు హుమేరా, లలిత, శిరీష, సంధ్య, అలివేలు, ఉష, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌కు ఓటు వేస్తే మోదీకి వేసినట్లే

స్టేషన్ మహబూబ్‌నగర్: పార్లమెంట్ ఎన్నికల్లో చిన్నతమ్ముడు రేవంత్‌రెడ్డికి ఓట్లు వేస్తే పెద్దన్న మోదీకి వేసినట్లేనని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ మైనార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో గురువారం మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ముస్లిం వ్యతిరేకి అని.. మంత్రివర్గంలో ఒక్కరికీ చోటు ఇవ్వలేదన్నారు. ఈనెల 17న పార్లమెంట్‌స్థాయి మైనార్టీల సమావేశం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎండి.సలీం, మోసీన్‌ఖాన్, పొన్నకల్ మహమూద్ పాల్గొన్నారు.

మహిళా బిల్లు కాగితాలకే పరిమితం



మహబూబ్‌నగర్ రూరల్: మహిళలు నేటికి వివక్షకు గురవుతున్నారని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ఎ.రాములు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించగా రాష్ట్ర కమిటీ సభ్యురాలు లక్ష్మీదేవి అధ్యక్షత వహించారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ మాట్లాడుతూ ప్రధాని మోదీ మహిళలు మనుధర్మ శాస్త్ర ప్రకారం నడుచుకోవాలని చెప్పడం అన్యాయమన్నారు. రిజర్వేషన్ బిల్లు కాగితాలకే పరిమితమైందన్నారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం.కుర్మయ్య, ఉపాధ్యక్షుడు రాములు, పుష్ప, భార్గవి, భారతమ్మ, మంగమ్మ, దేవి, వసంత తదితరులు పాల్గొన్నారు.